# ప్రసూతి కేంద్రంలో అవినీతి కాన్పు

నెల్లూరులోని జూబ్లీ ప్రసూతి వైద్య శాలలో గర్భవతులకు సరైన వైద్యం అందడం లేదు. మందుల కొరత కూడా తీవ్రంగా వుంది. ఆస్పత్రిలో వైద్య పరీక్షలు లేని కారణంగా గర్భవతులు బయటకు వెళ్లి రకరకాల పరీక్షలు చేయించుకోవాల్సి

## అల్లాడుతున్న జనం

వస్తుంది. ఆస్పత్రి ఉద్యోగులు గర్భిణీ స్త్రీ పట్ల ఏమాత్రం ఆదరణ చూపకుండా చీదరించుకొంటున్నారు. ఆస్పత్రిలో ప్రతి వైద్య సహాయానికి ఒక రేటు నిర్ణయించారు. ఆస్పత్రిలో పనిచేసే ఆయాలకు కాన్పు అయిన తర్వాత చీర చుడితే 300 రూపాయలు ఇవ్వాలి. ప్రసవించిన తర్వాత బిడ్డకు స్నానం చేయించినందుకు 50, డ్రస్సింగ్ చేస్తే 20, ఇంటికి వెళ్లే సమయంలో 60 నుంచి 70 రూపాయలు లంచంగా ఇవ్వాలి. అయితే ఆస్పత్రికి వైద్యులు ఎవరూ ఉదయం 9గంటలకు రాకుండా 10 - 11గంటలకు ఆలస్యంగా వస్తున్నారు. ఆస్పత్రి సిబ్బంది ఒకరు అతని బంధువు చేత ఆస్పత్రి గేటు ప్రక్కనే ఒక ల్యాబ్‌ను ఏర్పాటు చేయించాడు. ఆస్పత్రికి వచ్చే రోగులందరినీ బయటకు వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకొని రమ్మంటున్నారు. అదే విధంగా స్కానింగ్ కూడా బయట తీయించుకోవాల్సిందే. కాన్పుకు వచ్చిన వారిని డాక్టర్లే కొందరు వారి ఇళ్ల వద్ద

తరువాయి 11వ పేజీలో



రకరకాల విన్యాసాలతో జనాన్ని ఆకట్టుకోవడం నెల్లూరు ఎమ్మెల్యే వివేకానందరెడ్డి ప్రత్యేకత. కాకర్లవారివీధిలో కాలినడకన పోతూ తేగలు బేరమాడుతున్నాడు.

# శిథిలావస్థలో పెన్నా వంతెన

నెల్లూరు పెన్నానది మీద 50 ఏళ్ల కిందట నిర్మించిన బ్రిడ్జి బాగా దెబ్బతిని పోయింది. బ్రిడ్జి మీద రెండు వైపుల వున్న వంతెన ప్రహరీ గోడలు, పాదచారులు నడిచేందుకు ఏర్పాటు చేసిన ఫుట్‌పాత్‌లు దెబ్బ తినిపోయినా కనీసం మరమ్మత్తులు చేయాలనే ఆలోచన అధికారులకు, పాలకులకు రావడం లేదు. 1955 జనవరి నెలలో ఈ బ్రిడ్జిని ప్రారంభించారు. ప్రతినిత్యం వందలాది వాహనాలు ఈ బ్రిడ్జి మీద రాకపోకలు సాగిస్తున్నాయి. బ్రిడ్జి మీద కంకరు రాళ్లతో సహా బయటకు వచ్చి పెద్ద గుంటలు ఏర్పడి వున్నాయి. రాత్రి పూట బ్రిడ్జి మీద చీకటి అలుముకొని వుంటుంది. ఈ యేడాది ఈ బ్రిడ్జి మీద చీకట్లో వాహనాలు ఢీకొని ఆరు మంది మృతి చెందారు. కాని కార్పొరేషన్ పాలకులు కనీసం లైట్లు వేయించే పని చేపట్టలేదు. బ్రిడ్జికి మరమ్మత్తులు చేసి సున్నం కొట్టి ఎన్ని సంవత్సరాలు

తరువాయి 11వ పేజీలో

# గడ్డిలోనూ అవినీతి మేత

జిల్లాలో రైతులకు అందాల్సిన పశుగ్రాస విత్తనాల పంపిణీపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కొంతమంది పశు సంవర్ధక శాఖ అధికారులు పశుగ్రాస విత్తనాల పంపిణీలో అవకతవకలకు పాల్పడ్డారు. ఈ సీజన్‌లో 52.5లక్షల రూపాల విలువ చేసే విత్తనాలను కొనుగోలు చేసినట్లు పశు సంవర్ధక శాఖ అధికారులు చెబుతున్నారు. 75 శాతం సబ్సిడీతో పలు రకాల పశుగ్రాస విత్తనాలు పంపిణీ చేసినట్లు రికార్డుల్లో వున్నా, వాస్తవ పరిస్థితి అందుకు విరుద్ధంగా వుంది. జిల్లాలో గత ఏప్రిల్, మే నెలల్లో ఏర్పడిన తీవ్ర వర్షాభావ పరిస్థితిలో పశుగ్రాస కొరత ఏర్పడింది. ఎంతోమంది రైతులు పంటలు

## వ్యవసాయ శాఖ అధికారుల కక్కుర్తి

లేక పశుగ్రాసం కొరతతో పశువులను కబేళాలకు తరలిస్తుండగా ప్రభుత్వం పశుగ్రాస విత్తనాల పంపిణీకి చర్యలు చేపట్టింది. జిల్లాలో రైతులకు పశుగ్రాస విత్తనాలు ఎంత అవసరం అనే వివరాలను పశు సంవర్ధక శాఖ అధికారుల ద్వారా నివేదిక కోరారు. ఇందులో భాగంగానే జిల్లాకు 386.5 మెట్రిక్ టన్నుల పశుగ్రాస విత్తనాలు అవసరమని అధికారులు తేల్చారు. విత్తనాల కొనుగోలు చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం పశు సంవర్ధక శాఖ అధికారులకు అప్పగించింది. ఎస్ఎస్‌జి 39-3; 89-8 రకాల జొన్న విత్తనాలు అలసంద, సజ్జ విత్తనాలను మొత్తం 386.5 మెట్రిక్ టన్నుల్ని 52.5 లక్షల రూపాయలకు కొనుగోలు చేసినట్లు రికార్డుల్లో వుంది. జిల్లాలోని 36 కరవు మండలాల్లో 90 మందికిపైగా వున్న పశు సంవర్ధక శాఖ

తరువాయి 11వ పేజీలో


జమీన్‌రైతు

తెలుగు వార పత్రిక

వెంకటరమణ హోటల్ మిద్దెపైన, పొగతోట, నెల్లూరు - 524 001. ఫోన్: 2327354



ఒక చందాతో రెండు లాభాలు!

- ఏడాది పాటు పత్రికా పఠనం
- "సెల్లో" వాటర్ బాటిల్ బహుమానం




కేవలం రూ.150లు

జమీన్‌రైతు సంవత్సర చందాగా చెల్లించిన వారికి ఈ నూతన సంవత్సర కానుక సమర్పిస్తున్నాము!

(1-12-2004 నుండి 31-3-2005 వరకు మాత్రమే)

చందా చెల్లించిన వెంటనే రశీదు తోపాటు కానుక అడిగి తీసుకోండి. ఇతర ప్రాంతాల నుంచి ఎం.ఓ. లేదా డి.డి (చెక్కులు స్వీకరించబడవు) ద్వారా చందా పంపేవారు మా కార్యాలయానికి స్వయంగా వచ్చి కానుక స్వీకరించాలి. కానుకను పోస్ట్‌లో పంపడం సాధ్యం కాదు.

నిజాలకు వార్తా ప్రతిబింబం

నిర్భీతికి సజీవ సంకేతం!


# లంచాల లారీలు విరిచేస్తా!

అవినీతికి పాల్పడే పోలీసులను క్షమించేది లేదని, అలాంటి వారిని ఉద్యోగం నుంచి సస్పెండ్ చేస్తూ వారిపై ఎసిబి అధికారులకు కూడా రాస్తానని ఎస్పీ శివధర్‌రెడ్డి హెచ్చరించారు. 14తేది గోల్డన్ జూబ్లీ హాలులో జరిగిన డివిజన్ స్థాయి పోలీసు అధికారుల క్రైం మీటింగులో ఆయన మాట్లాడారు. నేను చాలా జిల్లాలలో పనిచేశాను. నెల్లూరు మాదిరి అవినీతి పరులైన పోలీసులను ఎక్కడా చూడలేదన్నారు. నక్సలిజం, ఫ్యాక్షనిజం, ముఠా తగాదాలు లేని ప్రశాంతమైన జిల్లాలో హాయిగా ఉద్యోగాలు చేసుకోకుండా అవినీతికి పాల్పడుతుండడం బాధాకరమన్నారు. కొందరు చేసిన తప్పుల వల్ల పోలీసు శాఖకు మాయని మచ్చలు ఏర్పడుతున్నాయి. ఇటీవల ఇద్దరు ఎస్ఐలు చేసిన తప్పు వల్ల పోలీసు శాఖకు చెడ్డపేరు వచ్చిందన్నారు. ఎవరైనా పోలీసులు లంచం అడిగితే తన దృష్టికి తీసుకొని వస్తే వెంటనే అలాంటి వారిపై చర్యలు తీసుకొంటానన్నారు. జిల్లాలో వందల సంఖ్యలో పెండింగ్ వారెంట్లు వున్నాయని, వారెంట్ల ముద్దాయిలను ఎందుకు అరెస్ట్ చేయడంలేదని ఆయన సిఐలు, ఎస్ఐలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో పోలీసులు పెండింగ్ వారెంట్లలో ముద్దాయిలను పోలీసులు అరెస్ట్ చేయడానికి పరుగులు తీస్తున్నారు. కొన్ని పోలీస్ స్టేషన్‌లలో కేసులు పెరిగిపోయి వున్నాయని వాటిని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. తాను జిల్లాలోని అన్ని పోలీస్‌స్టేషన్‌లను తనిఖీ చేస్తానని తాను వచ్చేసరికి పెండింగ్ కేసులు వుంటే సహించేది లేదన్నారు. నెల్లూరు నగరంలో వున్న రూరల్ పోలీస్‌స్టేషన్‌ను బుచ్చి

## ఎస్పీ హెచ్చరిక

రెడ్డిపాళెం రోడ్డు లేదా కొత్తూరు ప్రాంతానికి మార్చడానికి డిఐజికి ప్రతిపాదన పంపించినట్లు ఎస్పీ శివధర్‌రెడ్డి తెలిపారు. ఈ స్టేషన్‌లో 15 మంది అదనపు సిబ్బందిని నియమిస్తామన్నారు. జిల్లాలో పలుచోట్ల హత్య కేసుల్లో గుర్తించిన నిందితులకు సంబంధించిన కొన్ని ఆధారాలను పోలీసులు సేకరించడం జరిగిందని త్వరలో కొన్ని హత్య కేసుల్లో నిందితులను అరెస్ట్ చేస్తామన్నారు. నెల్లూరు మంగలివీధిలో జరిగిన హత్య కేసులో హంతకుల్ని గుర్తించామని ఒక ప్రశ్నకు బదులుగా చెప్పారు.

## జిల్లా వార్తలు

# కావలి బార్లకు ఎక్సైజ్ కాపలా

ప్రభుత్వ అనుమతి లేకుండా వీటి నిర్వహణకు అవసరమైన ఫీజు చెల్లించకుండా ఎక్సైజ్ అధికారులు, వ్యాపారులు కుమ్మక్కై దర్జాగా అక్రమ బార్లు నడుపుతూ లక్షలాది రూపాయలు కావలి పట్టణంలో ఆర్జిస్తున్నారు. పట్టణంలో 11బార్లు నడుస్తున్నాయి. వీటిలో మూడు బార్లకు ప్రభుత్వ అనుమతి లేదు. కేవలం

### లంచాలు, వాటాలే కారణం

బ్రాందీషాపు నిర్వహించుకునేందుకే లైసెన్సు తీసుకొన్నారు. స్థానిక ఎక్సైజ్ అధికారుల అండదండలు పుష్కలంగా వుండడంతో ఖజానాకు డబ్బులు ఎగ్గొట్టి, అధికారుల జేబులు నింపి దర్జాగా బార్లు నిర్వహించుకుంటున్నారు. పట్టణంలో ఎక్సైజ్ శాఖకు చెందిన అసిస్టెంట్ సూపరింటెండెంట్, సిఐ, ఎస్ఐలు వున్నా ఏమీ తెలియనట్టు నటిస్తున్నారు. నటనకు పచ్చనోట్ల ప్రభావమేనని ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఈ విధంగా కావలి పట్టణంలోనే యిన్ని అక్రమాలకు అధికారులు ఊతమిస్తున్నారంటే డివిజన్‌లో ఇలాంటి అక్రమాలు ఎన్ని జరుగుతున్నాయో అర్థం చేసుకోవచ్చు. అక్రమ బార్ల వల్ల మూడు లక్షల రూపాయలు ప్రభుత్వ ఖజానాకు గండిపడుతుంది. డివిజన్‌లోని బ్రాందీషాపుల నుంచి పర్మిట్ల రూముల ఫీజులు వసూలు చేయాల్సి వున్నా అధికారుల అవినీతి, అసమర్థతల వల్ల ప్రభుత్వ ఖజానాకు జమ కావడం లేదని తెలుస్తుంది. కావలి డివిజన్‌లో కప్పురాళ్లతిప్ప, తాటిచెట్లపాళెం, సముద్ర తీర ప్రాంతంలోను, ఉదయగిరి అటవీ ప్రాంతాలలో నాటుసారా తయారౌతున్నా మొక్కుబడి తనిఖీలు నిర్వహిస్తూ ఎక్సైజ్ ఎఐఎస్ సిబ్బంది మామూళ్ల మత్తులో జోగుతున్నారు. అక్రమ బార్లపై కలెక్టరు దృష్టి సారించి బాధ్యులైన అధికారులపై చర్య తీసుకుంటే అక్రమాలకు కళ్లెం పడడంతో పాటు ఖజానాకు మరింత ఆదాయం చేకూరుతుంది.

# పాఠాలా? జాతకాలా??

ఒకప్పుడు అయ్యోర్లను బతకలేని బడి పంతుళ్లు అనేవారు. నేడు వారు అన్ని గారడీ విద్యలు నేర్చారు. బడికి ఎగనామం పెడుతూ గుళ్లోను, గ్రామాలలోను పూజారి అవతారమెత్తిన ఒక అయ్యోరి కథ ఇది. దగదర్తి మండలంలోని కామినేనిపాడు పాఠశాలలో సూర్యప్రకాశరావు అనే టీచరు ఎల్ఎఫ్ఎల్ హెచ్‌ఎంగా పనిచేస్తున్నాడు. ఇతను పని ఏమిటంటే ప్రతిరోజు స్కూలుకి వెళ్లి సంతకం మాత్రమే చేసి, పాఠాలు చెప్పకుండా గత 3 సంవత్సరాల నుంచి

కొరవ 8వ పేజీలో

# అక్షర భారతికి నిర్లక్ష్య హారతి

జిల్లా అధికారులు ఒక్కొక్కసారి చేస్తున్న పనులు, అమలు చేస్తున్న కార్యక్రమాలు ప్రజలలో దులకన భావనలు తెప్పిస్తాయి. ఆ కోవలోకే చెందుతుంది ప్రస్తుతం జరుగుతున్న అక్షర భారతి కార్యక్రమం. సంపూర్ణ అక్షరాస్యత కార్యక్రమం కింద పయోజనులలో వున్న నిరక్షరాస్యులను తగ్గించేందుకు 'అక్షర భారతి' కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాలు పంచుకొనే వాలంటీర్లకు మూడు రోజుల పాటు శిక్షణ తరగతులను 14తేది నుంచి జిల్లా వ్యాప్తంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం కోసం జిల్లా వ్యాప్తంగా లక్షల్లో ఖర్చు చేస్తున్నారు. శిక్షణ తీసుకున్న ప్రతి వాలంటీరు 10మంది నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చాలి. వాలంటీర్లు స్వచ్ఛందంగానే ఈ పని చేయాలి. ఇటువంటి కార్యక్రమాలను అటు, ఇటూ కాని సీజన్‌లో పెడితే నలుగుర్లో నవ్వుల పాలు కావాల్సింది.

### అధికార్లే కారకులు

ఎందుకంటే ప్రతి వాలంటీరు శిక్షణ అయితే మాత్రం తీసుకొంటారు. అయితే తీసుకున్న శిక్షణను పయోజనుల కోసం ఉపయోగించేందుకు వారు వుండాలి కదా? జిల్లా వ్యాప్తంగా ప్రస్తుతం వ్యవసాయ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. నాలుగు సంవత్సరాలుగా వర్షాలు లేక ఈ సీజన్‌లో పడిన వర్షాలకు పనులు చేసుకుంటున్నారు. పగలంతా పనిచేసి రాత్రికి పాఠాలు వినమంటే ఎవరైనా నవ్వు... అదే స్థాయిలో కోపం కూడా వస్తుంది. జిల్లా అధికారులే తలతిక్క పనులు చేస్తుంటే మండల స్థాయి అధికారులు, ప్రజలేమి చేయగలరు.

# బుచ్చిలో ప్రజలకు బిల్లుల షాక్

బుచ్చిరెడ్డిపాళెంలో పెద్ద మొత్తాలలో విద్యుత్ బిల్లులు రావడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఏపి ట్రాన్స్‌కో ప్రవేశ పెట్టిన కాంట్రాక్టు విధానమే ఈ అధిక బిల్లులకు కారణమనవచ్చు. విద్యుత్ సిబ్బంది కాంట్రాక్టు పొంది అనుభవం లేని వారికి సబ్ కాంట్రాక్టు ఇవ్వడం వల్ల వారు ఖాళీగా వున్నప్పుడు రీడింగ్స్ తీస్తూ ప్రజలను ఇబ్బంది పెడుతున్నారు. ట్రాన్స్‌ఫారం నెం.ఎస్ఎస్ 25లో సెప్టెంబరు 17న రీడింగ్స్ తీశారు. మళ్లీ డిసెంబరు 12న తీశారు. దీని ప్రకారం సెప్టెంబరు నెలలో ఒకరి బిల్లు 326 రూపాయలు రాగా ప్రస్తుతం అదే సర్వీసు నంబరుకు 714 రూపాయల బిల్లు వచ్చింది. అంటే సిబ్బంది తీరిక వున్నప్పుడు రీడింగ్

### ట్రాన్స్‌కో సిబ్బంది చేతివాటం

తీయడం వల్ల యూనిట్స్ ఎక్కువై శ్లాబ్ రేటు మారిపోవడంతో పెద్ద మొత్తాలలో బిల్లులు వచ్చేస్తున్నాయి. ఇదే విధంగా గాంధీనగర్ మొత్తంమీద అధిక బిల్లులు రావడంతో వారంతా నెల్లూరులోని విద్యుత్ ఎస్ఇని కలవనున్నట్లు తెలిపారు. అధికంగా బిల్లులు వచ్చిన కొందరు వినియోగదారులు ఫ్యూజ్‌కాల్ ఆఫీసులో అడగ్గా అక్కడ సమాధానం చెప్పేవారు లేరు. లైన్‌మెన్ శ్రీనివాసులురెడ్డి అయితే మహా పెడసరంగా సమాధానం చెపుతాడని ప్రజలు అంటున్నారు. ఏఇ బాబూరావు మాత్రం ఆఫీసులో వుంటారు. కాని ఆయన మూగజీవి. ఏడి వెంకటేశ్వరరావు ఎప్పుడు వస్తాడో తెలియదు. సిబ్బందిలో కూడా నిర్లక్ష్యభావం ఎక్కువ. వీరికి

కొరవ 8వ పేజీలో

### డాక్టరు నిర్లక్ష్యానికి నిండు ప్రాణం బలి

వైద్యం చేయడంలో నిర్లక్ష్యం కారణంగా రోగి మృతి చెందడంతో వైద్యుడు

కొరవ 8వ పేజీలో




శ్రద్ధాంజలి

సహృదయులు, అలుపెరుగని కార్య నిర్వాహకులు, విలువల కోసం అవిశ్రాంత కృషి సల్పిన గాంధేయవాది

శ్రీ మేనకూరు ఆదిశేషారెడ్డి గారి

మృతి పట్ల మా ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాము.

కీ.శే. మేనకూరు ఆదిశేషారెడ్డి గారు
అడ్వకేట్
వి.ఆర్. విద్యా సంస్థల మాజి సెక్రటరీ & కరస్పాండెంట్
జననం : 30.1.1905 మరణం : 8.12.2004

మేనేజ్‌మెంట్ & స్టాఫ్
వి.ఆర్. విద్యా సంస్థలు, నెల్లూరు.

V.R. హైస్కూల్ | V.R. కాలేజి | V.R. లా కాలేజి
V.R.I.A.S | V.R.I.P.S | V.R. చిల్డ్రన్ అకాడమి

Raji Ads: 2327721

## మునుగుతూంది

మొదటి పేజీ తరువాయి

యుగంగా గడిపిన తెలుగుదేశం పార్టీ ఈ మూడవ సమావేశాలలో ప్రభుత్వంపై ఒంటి కాలితో లేస్తున్నది. సిపిఎం వంటి మిత్ర పక్షాలు కూడా వారితో గొంతు కలపక తప్పడం లేదు. ప్రభుత్వం ఇంతగా పలచన కావడానికి అధికారుల తప్పిదాలే కారణం అన్నది కాంగ్రెస్ ఎమ్మెల్యేల అభిప్రాయం. అధికారులు ప్రభుత్వాన్ని తప్పు త్రోవలో నడిపించే విధానపర నిర్ణయాలు తీసుకోవడమే కాక; అసెంబ్లీలో పరువు కాపాడుకోవడానికి తగిన సమాచారం కూడా ఇవ్వడం లేదన్నది ఎమ్మెల్యేల ఆవేదన. కొందరు అధికారులు కావాలని ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నారని; ఆ నిజం గ్రహించ లేక ముఖ్యమంత్రి వారి మాయలో పడిపోయి, తాను నష్ట పోవడమే కాక; పార్టీని సైతం ప్రజల దృష్టిలో పలచన చేస్తున్నాడని ఎమ్మెల్యేలు వాపోతు న్నారు. మూడు నెలలలో మునిసిపల్ ఎన్నికలు పెట్టుకుని, అసెంబ్లీ ఇట్లా తలదించుకునే పరిస్థితి తెచ్చుకోవడం అన్యాయం అన్నది వారి ఆవేదన సారాంశం. ఇది పార్టీకి తీరని నష్టం కల్గిస్తుందన్నది వారి భయం.

ఈ అభిప్రాయంతో కొందరు మంత్రులు కూడా ఏకీభవిస్తున్నారు. ముఖ్యమంత్రి పరిపాలనా విషయాలలో కఠినంగా, నిక్కచ్చిగా వ్యవహరించక పోతే ప్రమాదం తప్పదని ఒకరిద్దరు మంత్రులు లాబీలలో బహిరంగంగా మాట్లాడడం విశేషం. అయితే ఈ అభిప్రా యాలు ముఖ్యమంత్రి చెవికి ఎక్కించు కుంటాడన్న నమ్మకం మాత్రం ఎవరి లోనూ లేదు. పరిస్థితిలో మార్పు వస్తుం దన్న ఆశ కూడా వారిలో కన్పించడం లేదు. ఎవరెంత చెప్పినా ముంచుక వస్తున్న ప్రమాదాన్ని పసిగట్టడంలో ముఖ్యమంత్రి విఫలమౌతున్నాడని; ఆయన ప్రతి విషయాన్నీ చాలా తేలికగా, చులకన భావంతో తీసుకుంటున్నాడని; రాజకీయవాదుల సలహాలు ప్రక్కన పెట్టి అధికారుల మోసపు వలలో పడి పోతున్నాడని ఈ ఎమ్మెల్యేలు నిర్వేదం చెందుతున్నారు.

## ప్రసంగం

మొదటి పేజీ తరువాయి

తన ప్రసంగంలో చేసిన ప్రయత్నం. అందులో ఆయన కొంత వరకు కృత కృత్యులయ్యారు కూడా. తన ప్రసంగాన్ని రక్తి కట్టించడానికి ఆరంభించరు నీచ మానవులు వంటి కఠినమైన పద్యాలను కూడా కంఠస్తం పట్టి వచ్చాడు ముఖ్య మంత్రి. ఆ పద్యం మొత్తాన్ని తడుము కోకుండా చెప్పగలిగాడంటేనే - ఈ ప్రసంగం మీద ఆయన ఎంత పెద్ద కసరత్తు చేసి వచ్చినదీ అర్థమై పోతున్నది.

అయితే అంత కష్టపడే బదులు - అవినీతిని నివారిస్తే ప్రయాస లేకుండా ప్రజలు మెచ్చుకుంటారు కదా అని ఒక వర్గం ఎమ్మెల్యేలు గొణుగుతూ కన్పించారు. ముఖ్యమంత్రి ప్రసంగం ఎంత గొప్పగా వున్నప్పటికీ - తెలుగు దేశం చేసిన అవినీతి ఆరోపణలను మాయం చేసే శక్తి దానికి వున్నదా అన్నది ఈ వర్గీయుల సందేహం. కానీ ముఖ్యమంత్రి మాత్రం తన సొగసైన ప్రసంగం తన తప్పులన్నిటినీ కప్పి పుచ్చుతుందని విశ్వసిస్తున్నాడట. ఎవరి వెర్రి వారికి ఆనందం కదా మరి.

## అవమానం

మొదటి పేజీ తరువాయి

జన్నత్ హుస్సేన్ కూడా ఇదే పరిస్థితి ఎదుర్కొన్నాడు. జన్నత్ హుస్సేన్ గంగి గోవు వంటి అధికారి. మర్యాద, మన్నన లకు పెట్టింది పేరు. పొరపాటున కూడా ఒకరిని పల్లెత్తు మాట అనే తత్వం కాదు. అసలాయన నోటి నుంచి పెద్దగా మాట కూడా బయటకు రాదు. అంత మంచి అధికారిని ఒక ఎమ్మెల్యే తప్పుడు ఫిర్యాదు మీద పది మందికీ తెలిసేటట్లు మందలించాడు ముఖ్యమంత్రి. పది మందీ వినేటట్లు క్షమాపణ కూడా చెప్పిం చాడు. సున్నిత హృదయం కల్గిన వారికి ఈ మందలింపు ఎంతటి మనఃక్లేశం కల్గిస్తుందో వూహించుకోవచ్చు. పాపం జన్నత్ హుస్సేన్. అంత పెద్ద మనిషికి జరగవలసిన అవమానం కాదిది.

## నెల్లూరు ముచ్చట్లు

6వ పేజీ తరువాయి

సంఘం అధ్యక్షత నెరపాడు. ఆయనకు నలుగురు కుమార్తెలు, ఒక కుమారుడు. తండ్రి తరంవారు ఇస్కపల్లి వరకు పరిమితమై రాజకీయాలు నెరపితే - తాను రాజకీయంగా నియోజక వర్గం మొత్తాన్ని శాసించే స్థాయికి; వ్యాపార పరంగా రాష్ట్ర, దేశ సరిహద్దులు దాటి నిలదొక్కుకున్న వున్నతికి వచ్చిన వాడు మస్తాన్‌రావు.

***

వ్యవసాయానికి మోటార్ల వినియో గాన్ని నెల్లూరు రైతులకు పరిచయం చేసిన పాతకాలం వ్యాపారి; తాను చేసేది వ్యాపారమే అయినా రాజకీయంగా తనెంత మాత్రం తీసిపోనని నిరూపించ డానికి ముప్పయ్యేళ్ల క్రితమే ఆరుగురు మంత్రులను నెల్లూరుకు పిలిపించి పెద్ద ప్రదర్శన ఇచ్చిన చమత్కారి; ఇప్పుడు మూత పడినా ఒకప్పుడు జిల్లాకంతటికీ సుపరిచితమైన సుందరరాజం అండ్ కో యజమాని దొరస్వామి సతీమణి ప్రమీ లమ్మ 12వతేది నెల్లూరులో మరణిం చారు. ఆమెకు ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు.

పై కుటుంబాల వారికి మా ప్రగాఢ సానుభూతి.



ఢిల్లీలో ఏఐసిసి అధ్యక్షురాలు సోనియాగాంధీ జన్మదినోత్సవం సందర్భంగా ఆమెను కలిసి శుభాకాంక్షలందజేస్తున్న జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పండిళ్లపల్లి అరుణమ్మ కుమారుడు హేమంత్‌కుమార్‌రెడ్డి


# ఉత్తరక్రియలు



కీ॥శే॥ సోమరాజుపల్లి బుజ్జమ్మ

కోగిలి :: చిట్టమూరు మండలం

ఆదరణ, అనుబంధం, అనురాగాలతో

అందరిని అలరించిన మమతానురాగాల మాతృమూర్తి మా ఇంటి దైవం

## సోమరాజుపల్లి బుజ్జమ్మ గారు

తేది 13-12-2004 సోమవారం రాత్రి 10-30గం॥లకు మమ్ములను వీడి దైవ సన్నిధికి చేరారు.

వారి పవిత్ర ఆత్మకు చిరశాంతి కలిగించాలని భగవంతుని ప్రార్థిస్తున్నాము.

ఉత్తర క్రియలు : తేది 21-12-2004 మంగళవారం రాత్రి శిలాప్రతిష్ట తేది 22-12-2004 బుధవారం పెద్దకర్మ, చిట్టమూరు మండలంలోని కోగిలి గ్రామంలో మా స్వగృహము నందు జరుగును. కావున తెలియజేయడమైనది.

సోమరాజుపల్లి సుందరరాజారావు (భర్త)

సోమరాజుపల్లి రాఘవేంద్ర రావు (చిట్టిబాబు) కుమారుడు
మాజీ మండలాధ్యక్షులు, చిట్టమూరు

మరియు కుటుంబ సభ్యులు

Raji Ads: 2327721



# ప్రథమ వర్ధంతి



కీ॥శే॥ ప్రత్తి రమేష్‌బాబు (చినబాబు)

జననం : 09.07.1951 మరణం : 22.12.2003

ప్రేమాభిమానాలతో
మమ్మ ఆదరించిన అమృతమూర్తి
మా హృదయాంతరాళాలలో
నిత్య పూజలు అందుకునే దివ్యజ్యోతి
మా ఇంటి దీపమై, మా కంటి వెలుగై
మమ్మ నడిపిస్తున్న మా ఇలవేల్పు

## శ్రీ ప్రత్తి రమేష్‌బాబు (చినబాబు)

ప్రథమ వర్ధంతి సందర్భంగా
ఆ మహనీయుడి దివ్య స్మృతికి
మా కన్నీటి నీరాజనం.

ప్రత్తి నరసింహులు శెట్టి
ప్రత్తి రవీంద్రబాబు
మరియు కుటుంబ సభ్యులు

## సుప్రీంకోర్టు

**మొదటి పేజీ కొరవ**

సిఎస్ వైద్య నాథన్, ఆర్‌ఎఫ్ నారిమన్, అతుల్ చితాలే, మరొక ఎనిమిది మంది న్యాయ వాదులు వాదించారు.

జమీన్‌రైతు సంపాదకుడు సుప్రీం కోర్టుకు సమర్పించిన పిటిషన్‌లో హైకోర్టు ఇచ్చిన రెండు తీర్పులనూ ప్రస్తావించడం జరిగింది. తొలి తీర్పులో కాంట్రాక్టర్లను ప్రీక్వాలిఫై చేయడంలో లోపం జరిగిందని పేర్కొన్నప్పటికీ; ప్రభుత్వం అనుసరించిన ఇంజనీరింగ్ ప్రొక్యూర్‌మెంట్ కాంట్రాక్టు విధానాన్ని మాత్రం సమర్థించింది. ఈ విషయాన్ని సైతం పునఃసమీక్షించమని పిటిషన్‌లో విన్నవించడం జరిగింది. రెండవ తీర్పులో - కాంట్రాక్టర్లను ఇప్పటికే ఇచ్చిన పనులను సాగించమని ఆదేశించింది హైకోర్టు. ఆ తీర్పు న్యాయ విరుద్ధమని; ఒకసారి కాంట్రాక్టర్ల ఎంపిక తప్పు అని నిర్ధారించిన తర్వాత వారికి ఇచ్చిన పనులు కూడా తప్పిదమే అవుతాయి తప్ప, సమర్థనీయం కాదు అన్నది పిటిషన్‌లో పేర్కొన్న వాదన.

ఈ పిటిషన్‌పై తదుపరి విచారణ జనవరి 4తేది జరపాలని నిర్ణయించింది సుప్రీం కోర్టు. ఆ రోజు రాష్ట్ర ప్రభుత్వము, కాంట్రాక్టర్లు తమ వాదనలను విన్పిస్తారు.

## మరొక తప్పిదం

**మొదటి పేజీ కొరవ**

తెలుసు. ప్రభుత్వ న్యాయవాదులు రిజిస్ట్రార్ దగ్గరే వుండినారు. 15తేది న్యాయమూర్తుల దగ్గర ప్రస్తావనకు వచ్చింది. కోర్టు 21 పనులకు సంబంధించి స్టే మంజూరు చేసింది. అయితే ఈ మధ్యలో 14తేది రాష్ట్ర ప్రభుత్వం ఆ తొమ్మిది మంది కాంట్రాక్టర్లకు 250 కోట్ల మేర మొబిలిజేషన్ డబ్బు ముట్టచెప్పింది. ఒకరకంగా దీన్ని సుప్రీం కోర్టును సైతం లెక్క చేయని ధిక్కార ధోరణిగా పరిగణించవచ్చు. తెలివైన ఏ ప్రభుత్వం కూడా చేయరాని తప్పిదం ఇది. కాంట్రాక్టర్ల మేలు కోసం తన కాళ్ల క్రింద తానే గోతులు త్రవ్వుకుంటున్నది ప్రభుత్వం. ఆ తప్పిదాలు ఎక్కడికి దారి తీస్తాయో సుప్రీం కోర్టు తీర్పు వెలువడితే కానీ అర్థం కాదు వారికి.


# కృతజ్ఞతలు - ధన్యవాదాలు



**వేంకటాద్రిసమం స్థానం బ్రహ్మాండే నాస్తి కించన**
**వేంకటేశసమో దేవో న భూతో న భవిష్యతి**



వేంకటాచలానికి సమానమైన పుణ్యక్షేత్రంగాని,
వేంకటేశ్వరునితో సమానమైన దైవంగాని
ఈ ప్రపంచంలో ఇంతకు ముందు లేదు
ఇక ముందు ఉండబోదు అని గట్టిగా నమ్ముకున్న
వాళ్ళలో నేనొకణ్ణి.
శ్రీనివాసుడే మా కులదైవం, మా కులధనం.
ఆ స్వామి పరిపూర్ణ కృపా కటాక్షంతో
నేను చలనచిత్ర పరిశ్రమ రంగంలో ప్రవేశించి
32ఏళ్ళు పూర్తి అయి 33వ సంవత్సరంలో
అడుగుమోపుతున్న ఈ శుభసందర్భంలో
ఇంత కాలం నన్ను ఆదరించిన
ప్రేక్షక మహాశయులకూ, పంపిణీదారులకూ,
నటీనటులకూ సాంకేతిక నిపుణులకూ,
పాత్రికేయులకూ, మిత్రులకూ,
శ్రేయోభిలాషులకూ, పురప్రముఖులకూ -
అందరికీ పేరుపేరున కృతజ్ఞతాపూర్వక
ధన్యవాదాలు సమర్పిస్తున్నాను.
మునుపటి వలె ముమ్ముందు కూడా
మీ అందరి సహకారమూ,
ఆదరాభిమానాలు అర్థిస్తున్నాను.





భవదీయుడు
**చదలవాడ కృష్ణమూర్తి**
కృష్ణతేజ గ్రూప్ ఆఫ్ థియేటర్స్, తిరుపతి





శ్రీమతి పచ్చా ప్రమీలమ్మ
W/o పచ్చా దొరస్వామి నాయుడు

# ఉత్తరక్రియలు

మా ఇంటి ఇలవేల్పు **శ్రీమతి పచ్చా ప్రమీలమ్మ** గారు
తేది 12-12-2004 ఆదివారం సా॥ 7-40 ని॥లకు స్వర్గస్థులైనారు. 22-12-2004 బుధవారం
నెల్లూరు, ఆదిత్యనగర్, 3వ వీధి, (చిల్డ్రన్స్ పార్కు ఎదురుగా) ఇంటి నెం.24, గాయత్రి నివాస్ నందు
పెద్దకర్మ జరుగును. కావున తెలియజేయడమైనది. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ...

భర్త : **పచ్చా దొరస్వామి నాయుడు**
సండేమార్కెట్, ICICI బ్యాంకు మిద్దెపైన, నెల్లూరు.
ఫోన్: 2326177, సెల్ : 93471 01371

కుమార్తె : చంద్ర ఉషాగౌరి
అల్లుడు : చంద్ర విజయబాబు
మనుమరాలు : సిరి, మనుమడు : సాయికిషోర్
చల్లపల్లి, కృష్ణాజిల్లా

కుమార్తె : Dr. దగ్గుపాటి ఆశారేఖ
అల్లుడు : D.N.చౌదరి
మనుమలు : హరికృష్ణ, హర్షతేజ
కోటూరుపురం, చెన్నై

కుమారుడు : పచ్చా శ్రీనివాసులు
కోడలు : పచ్చా చైతన్య
మనుమరాలు : శ్రియ
ఫోన్: 2302478, సెల్: 98660 23699